
ఖానాపూర్ : బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలతో ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్


ఖానాపూర్‌టౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ శ్రీను, నాయకులు


ఖానాపూర్‌రూరల్ : కొత్తపేట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతలు
- ఊరూరా విస్తృతంగా ప్రచారం


ఉట్నూర్‌రూరల్ : వంకతుమ్మలో గ్రామస్తులతో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్

ఖానాపూర్, నవంబర్ 13 : పట్టణాలతో పాటు పల్లెల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ కోరారు. సోమవారం ఖానాపూర్‌లోని శివాజీనగర్‌కు చెందిన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి చింతపండు రవితో పాటు పలువురు నాయకులు జాన్సన్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, నాయకులు కొక్కుల ప్రదీప్, రామునాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆదరించండి అభివృద్ధి చేస్తా..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 13: తనను ఎన్నికలలోగెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. ఎన్నిల ప్రచారంలో భాగంగా వంకతుమ్మ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు ఆయనను సన్మానించారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, నాయకులు మర్సుకోల తిరు పతి, కోల సత్తన్న, జుబేర్, మల్లారెడ్డి, రామగిరి వాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లిలో..**

ఇంద్రవెల్లి, నవంబర్ 13 : వాగాయితాండ, ఘట్టేపల్లి, సకారాంతండా, జైత్రాంతండా, వడగాం, వాల్గొండ, దోబిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దండారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రే, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అమ్జద్, మాజీ ఎంపీపీ కనక తుకారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారుతి పటేల్, మండల కోఆర్డినేటర్ షేక్ సూఫియాన్, ఆరెల్లి రాందాస్, కనక హన్మంత్‌రావు, వైస్ ఎంపీపీ గోపాల్ సింగ్, మీర్జా జిలానీ బేగ్, ఎంపీటీసీ భీంరావు, సర్పంచ్ కినక జుగాదిరావు, మోహన్ రావు, నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాస్, బాబుముండే, హరిదాస్, సుంకట్‌రావు పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, నవంబర్ 13 : రేవోజిపేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయా చోట్ల ఎంపీపీ సింగరి కిషన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, అర్గుల రాజనర్సయ్య, నాయకులు రామడుగు రమేశ్ రావు, నిమ్మతోట శివయ్య, దాసరి సుధాకర్, కుమార్, వంగల సాయి, నాయకులు లోక శరత్ రెడ్డి, విజయ్ కుమార్, మంతెన సత్తన్న, బొమ్మెన గోపి, అల్తాటి రాజేందర్, నన్న రాజు కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే బుట్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు.

**10వ వార్డులో ప్రచారం..**

ఖానాపూర్ టౌన్, నవంబర్ 13 : బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపు ఖాయమని 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తొంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. 10వ వార్డులో కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాయని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తపేట్‌లో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 13 : ఖానాపూర్ మండలం కొత్తపేట్ గ్రామంలో సర్పంచ్ కాశవేణి సునీతా రాజన్న విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు సూచించారు. ఉపసర్పంచ్ రాజేందర్, కూరగాయల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మందపల్లిలో..**

పెంబి, నవంబర్ 13 : మందపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి భూక్యా జాన్షన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్, పూర్ణచందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు భుక్యా గోవింద్, చింతకింది రాజేందర్, గాండ్ల శంకర్, ఆత్రం రమేశ్, బాలాజీ, నారాయణ, నర్సారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కడెంలో..**


కడెం, నవంబర్ 13 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరుతూ గ్రామాల్లో పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. దిల్దార్‌నగర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని గ్రామస్తులకు సూచించారు. ఆత్మ చైర్మన్ కానూరి సతీశ్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్, బీఆర్ఎస్ నాయకులు బద్దనపల్లి స్టీఫెన్, రత్నాల పోశం, పల్లె మల్లారెడ్డి, దాసరి సుగుణాకర్, కోల నరేశ్, పోన్నం ఆనంద్‌గౌడ్, ఎండీ హసీబ్, దేవేందర్, ఎంఎస్ రావు, సుజిత్ రావు, రజాక్, జగదీశ్, కొమురెల్లి, రాజాగౌడ్, గౌరయ్య, అరవింద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

**ఉట్నూర్ మండలంలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 13 : మండలంలోని వేణునగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. భక్తు రాజన్న, రంజనా బాయి, బబిత, భూమన్న, బలవంత్, ఆశన్న, కేశవ్, గంగేశ్వర్, పోసక్క, దూట మహేందర్, సాజిత్ సిద్ధిఖీ, ఎండీ మక్బుల్, గంగరాజు, మల్లయ్య, సోములు ఉన్నారు. హస్నాపూర్‌లో నాయకులు కారు గుర్తుకు ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. అజయ్, జాదవ్ వసంత్, మాను ఉన్నారు. నర్సా పూర్(బీ)లో సర్పంచ్ పెందూర్ కళావతి నాయకు లతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. కొత్తగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి కుంట, భీంజీగూడ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కామెర శ్రీనివాస్, మోహన్ నాయక్, తుడుం ప్రశాంత్, సుందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా మారుతిగూడ గ్రామంలో దండారి ఉత్సవాల్లో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, కుటికల ఆశన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.


పెంబి : మందపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కడెం: దిల్దార్‌నగర్‌లో..


దస్తురాబాద్ : బుట్టాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


ఉట్నూర్‌రూరల్ : వేణునగర్‌లో ప్రచారం నిర్వస్తున్న నాయకులు

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

దస్తురాబాద్, నవంబర్ 13 : పదో తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు పాఠాలు బోధించి, రివిజన్ చేయించాలని పేర్కొన్నారు. ఎస్వో తిరుమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్ రెడ్డి

## ఘనంగా దీపావళి

ఖానాపూర్, నవంబర్ 13: ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ప్రజలు దీపావళి పండుగను అనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ పండుగ సందర్భంగా తన నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పండుగ సందర్భంగా వ్యాపార సముదాయాల్లో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వీట్లు అందజేశారు. నాయకులతో కలిసి పటాకులు కాల్చారు.